
Read India
An Imprint of Pratham Books

# కూరగాయలు
# బడికి వచ్చిన రోజు



వెంకటరమణ గౌడ
పద్మనాభ



RGF Pratham
SERIES

Original Story (*Kannada*) Shaalege Banda Tharakarigalu by Venkatramana Gowda
© Rajiv Gandhi Foundation – Pratham Books, 2004

First Telugu Edition: 2010

Illustrations & Design: Padmanabha
Telugu Translation: Ambika Ananth

ISBN : 81-8263-731-7


Registered Office:
PRATHAM BOOKS
633-634, 4th "C" Main, 6th 'B' Cross, OMBR Layout,
Banaswadi, Bangalore 560 043
✆ +91 80 25420925

Regional Office: New Delhi ✆ +91 11 41042483

Typesetting and Layout by: Pratham Books, Bangalore

Printed by: xxxxxxxxx

Published by:
Pratham Books
www.prathambooks.org





Some rights reserved. This book is CC-BY-3.0 licensed.
Full terms of use and attribution available at:
http://www.prathambooks.org/cc

# కూరగాయలు బడికి వచ్చిన రోజు

కథ : వెంకటరమణగౌడ

బొమ్మలు : పద్మనాభ

తెలుగు అనువాదం : అంబికా అనంత్

ఈ పుస్తకం నాది








ఒక రోజు పొద్దున, ఎప్పట్లాగే రాజు బడికి బయలుదేరాడు. బడి అంటే రాజుకి ఇష్టం. అందుకే ఆనందంగా, ఉత్సాహంగా నడుస్తున్నాడు. అప్పుడు ఒక ఆశ్చర్యకరమైన విషయాన్ని చూశాడు: బడి బ్యాగులు భుజాలమీద వేసుకుని కొన్ని వింత ఆకారాలు బడి వైపుగా వెళుతూ కనిపించాయి.

ఆ ఆకారాలకు దగ్గరవుతూ రాజు ఒకవేళ అవి కూరగాయలు కావు కదా అనుకున్నాడు. మార్కెట్‌లో తాను చూసే కూరగాయల్లా ఉన్న వాటిని చూస్తూ, అపనమ్మకంతో కళ్ళు నలుముకున్నాడు.





కూరగాయలు తాజాగా, ఆరోగ్యంగా ఉన్నాయి. అవి, ఒకదాని వెంట ఒకటి, పిల్ల సైనికుల్లా బడి వైపు నడుస్తున్నాయి.





రాజు వేగం పెంచి గబగబా నడిచాడు. తన కొత్త స్నేహితుల గురించి తెలుసుకోవాలనీ, వాళ్ళని దగ్గరగా చూడాలనీ అతడికి ఉంది!

చివరకు ఎలాగో ముందు నడుస్తున్న ఆ ఆకారాల్ని రాజు చేరుకోగలిగాడు. ఆశ్చర్యంతో నోరు తెరిచి, వాటి మొహాలవైపు తేరిపార చూశాడు.



రాజు అనుకున్నట్టుగానే, ఆ ఆకారాలు కూరగాయలే! తాను మార్కెట్టులో చూసే బంగాళాదుంపలు, చిలకడదుంపలు, కందలాంటి దుంపకూరలు.




“ఏమిటి? నిజంగా మీరేనా?” అనే ప్రశ్న అనుకోకుండా అతని నోట్లోంచి వచ్చింది.






కూరగాయలు సమాధానం చెప్పలేదు. అతడి ఆశ్చర్యానికి అవి వినోదిస్తూ, ఒకదానిని చూసి మరొకటి చిరునవ్వు నవ్వుతున్నాయి.



"ఎక్కడికి వెళుతున్నారు మీరు?" అడిగాడు రాజు ఆశ్చర్యపడుతూ. "ఇంకెక్కడికి? మేము నీ బడికే వెళుతున్నాం!" అంటూ సమాధానం ఇచ్చాయి అవి కలిసికట్టుగా.





రాజు మౌనంగా తలూపాడు. ఏం మాట్లాడాలో తెలియలేదు. బడి వైపు నడక సాగించాడు.




కొంతసేపు అయ్యాక, కూరగాయలు వెనకే ఉన్నాయో, లేవో అనుకుంటూ వెనక్కి తిరిగి చూశాడు రాజు. అప్పుడు ఆ ఉదయం రెండోసారి అతను ఆశ్చర్యపోయాడు. దుంపకూరల గుంపుతో ఇప్పుడు ఆకు కూరల గుంపు కలిసింది. అవి కూడా బడి బ్యాగులు భుజాల మీద వేసుకుని బడి వైపుకి నడుస్తున్నాయి.





ఆ కూరగాయల గుంపుతో చేరి నడవడం రాజుకు చాలా సంతోషం వేసింది. తనకు తెలిసిన వాళ్ళెవ్వరూ ఇప్పటివరకు కూరగాయల బృందంతో కలిసి నడవలేదు!


మెల్లమెల్లగా ఆ బృందం బడికి చేరింది. ఈ వింత ఊరేగింపును చూడటానికి పిల్లలందరూ తలుపు దగ్గర నిలబడ్డారు. ఆశ్చర్యంతో వారి నోళ్ళు తెరుచుకున్నాయి, కళ్ళు పెద్దగా, గుండ్రంగా అయ్యాయి...










వారికి స్వాగతం చెప్పటానికి రాజు వాళ్ళ టీచర్ ముందుకొచ్చారు. "మంచి పిల్లాడు!" అంటూ రాజు వీపుని తట్టింది ఆమె. రాజు ఆనంద పడ్డాడు. "థాంక్యూ టీచర్," అన్నాడు సంతోషంగా. హర్షధ్వానాలు చేస్తూ మిగతా పిల్లలు చప్పట్లు కొట్టారు.




టీచర్ వెళ్ళిపోయినా, మరెవరో వీపుమీద గట్టిగా తట్టుతుండటంతో, కళ్ళు తెరిచి చూశాడు రాజు. “నిద్ర లే రాజూ, బడికి ఆలస్యం అవుతుంది,” అంటూ రాజును వాళ్ళ అమ్మ నిద్ర లేపుతోంది.


రాజుకు పూర్తిగా మెలకువ వచ్చింది. “నేను ఇంతసేపూ కల కన్నానా?” తనలో తాను అనుకున్నాడు. చిరునవ్వు నవ్వుతూ, “ఎలాంటి వింతైన కల వచ్చింది నాకు!” అనుకుంటూ మంచం మీద నుంచి లేచాడు. సమయానికి బడికి వెళ్ళాలంటే కాస్త త్వరగా తయారుకావాలి అనుకున్నాడు.




School

ఈ బొమ్మకి మీకు ఇష్టమైన రంగులు వెయ్యండి.




ఈ బొమ్మకి మీకు ఇష్టమైన
రంగులు వెయ్యండి.



నా పేరు అంజలి. ఆటల్లో ఎప్పుడూ నేనే ఫస్ట్. ఆటల వల్ల ఆరోగ్యంగా ఉంటాం. నాకు కామిక్ పుస్తకాలు అంటే కూడా ఇష్టం.

మీరు ఈ పుస్తకం కొన్నందుకు సంతోషంగా ఉంది. దీనివల్ల నా స్నేహితులకు, నాకు మా గ్రంథాలయంలో మరిన్ని పుస్తకాలు చదవటానికి దొరుకుతాయి.

వెంకటరమణ గౌడ కన్నడంలో పిజి చేశారు, సీనియర్ పాత్రికేయులు. ఉదయవాణి, విజయ కర్నాటకలో పని చెయ్యటమే కాకుండా కొంతకాలం స్వయంగా మాస పత్రిక నడిపారు. ఆయన ఉత్తర కర్నాటకలోని హలక్కి తెగకు చెందినవారు. ఆయన జానపద కథలు, కవితలకు పేరు పొందారు. ప్రస్తుతం ఆయన హైదరాబాదులోని ఒక టెలివిజన్ ఛానల్‌కి పని చేస్తున్నారు.

పద్మనాభ కళాకారుడు. కర్నాటకలోని అనేక వార్తాపత్రికలకు ఆయన పని చేశారు.

రాజు తన కళ్ళను నమ్మలేకపోతాడు. రక రకాల కూరగాయలు బడి సంచులు, నీళ్ళసీసాలు పట్టుకుని బడి వైపుకు వెళుతున్నాయి. అదీగాక, తను తప్ప, టీచర్‌తో సహా ఎవరూ వాటిని చూసి ఆశ్చర్యపోటం లేదు. అసలు ఏమి జరుగుతోంది?

**ఈ సిరీస్‌లో ఇతర పుస్తకాలు:**

- కుందేలు, తాబేలు (మళ్ళీ!)
- కోయిల పాట
- పండూ పిచిక
- నురగ పాలు
- రేడియో, తాతయ్య చేప
- దానిమ్మ రుచి
- పడవ షికారు
- దానశీలి కాకి
- ఏడు రంగుల చేప

మా పుస్తకాలు ఇంగ్లీషు, హిందీ, తమిళం, తెలుగు, కన్నడ, మరాఠీ, గుజరాతీ, బెంగాలీ, పంజాబీ, ఉర్దూ, ఒడిస్సా భాషలలో దొరుకుతాయి.

మా ఇతర ప్రచురణల కోసం చూడండి **www.prathambooks.org**

**PRATHAM BOOKS**

ప్రథమ్ బుక్స్ లాభాల కోసం నడిచే సంస్థ కాదు

భారతీయ భాషలలో పిల్లలకు నాణ్యమైన పుస్తకాలను, తక్కువ ధరలకు అందచేయటం దీని ఉద్దేశం.

Age Group: 7-10 years

Kooragaayalu Badiki Vachina Roju (Telugu)

MRP: Rs. 20.00

ISBN 81-8263-731-7

9788182637313